క్లుప్తంగా

కోఆప్షన్ సభ్యుడి ఎన్నిక ఏకగ్రీవం



జలదంకి: మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడిగా షేక్ ఫయాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో కోఆప్షన్ సభ్యుడి ఎన్నికను శుక్రవారం నిర్వహించారు. మండలంలో 13 మంది ఎంపీటీసీలు ఉండగా, ఏడుగురు సభ్యులు ఎన్నికకు హాజరయ్యారు. బ్రాహ్మణక్రాక-1,2 కొత్తపాళెం, జమ్మలపాళెం, చిన్నక్రాక, అన్నవరం-2, చామదల-2 ఎంపీటీసీ సభ్యులు ఎన్నికల్లో పాల్గొని కోఆప్షన్ సభ్యుడిగా నామినేషన్ వేసిన షేక్ ఫయాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రత్యేకాధికారి రమాదేవి, ఎంపీడీఓ శ్రీధర్‌బాబు నూతన కోఆప్షన్ సభ్యుడితో ప్రమాణస్వీకారం చేయించారు. ఎంపీపీ జీ వెంకటరమణయ్య, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ దగుమాటి మాల్యాద్రిరెడ్డి, నాయకులు కూరపాటి మాలకొండారెడ్డి, సీహెచ్ మస్తాన్‌రెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ఆదరించాలి



ఉదయగిరి: కాంగ్రెస్‌ను ఆదరించాలని ఆ పార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దుద్దుకూరి రమేష్‌నాయుడు కోరారు. శుక్రవారం ఆయన పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో పాదయాత్రను ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భంగా ఏఐసీసీ పిలుపు మేరకు చేయి చేయి కలుపుదాం..దేశాన్ని ముందుకు నడిపిద్దాం అనే నినాదంతో పాదయాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. మాజీ ఎంపీపీ ఎస్ బాలయ్య, పార్టీ మండలాధ్యక్షుడు చంద్రమౌళీశ్వరరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన



సీతారామపురం: సీతారామపురం, సంగసానిపల్లి, అయ్యావారిపల్లిలో సాగులోని వరి పంటను ఏఓ చెన్నారెడ్డి శుక్రవారం పరిశీలించారు. రైతులకు సస్యరక్షణపై సూచనలు చేశారు. పంటల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని వీఏఏలకు సూచించారు. ఆయన వెంట ఏఈఓ నారాయణ, వీఏఏలు వెంకటేశ్వర్లు, స్వప్న, నరేంద్ర ఉన్నారు.


న్యాయం చేయాలని వినతి

ఉదయగిరి: తన పొలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నాడని, తనకు న్యాయం చేయాలని అప్పసముద్రం పంచాయతీ చౌటపల్లికి చెందిన మేకల పుల్లమ్మ డిప్యూటీ తహసీల్దార్‌కు ఫాజిహాకు శుక్రవారం వినతి పత్రం అందజేసింది. గ్రామంలోని సర్వేనంబర్ 548లోని 2.35 ఎకరాల భూమిని తనకు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గత కొన్నేళ్లుగా బోర్లు వేసుకుని పంటలు సాగుచేసుకుంటున్నానని తెలిపారు. తన వద్ద ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాదారు పాస్ పుస్తకం సైతం ఉందని, బ్యాంకులో రుణాలు సైతం పొంది ఉన్నానని వివరించారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పొలం తనదంటూ దౌర్జన్యం చేస్తున్నాడని, అధికారులు చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరింది.

నేడు గృహసారధులతో సమావేశం

అనుసముద్రంపేట: స్థానిక వెంకటేశ్వర కళ్యాణ మండపంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు గృహ సారధులు, వలంటీర్లతో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు గురుమోహన్ శుక్రవారం సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు సమావేశానికి తప్పక హాజరు కావాలని కోరారు.

ఎంఈఓకు సన్మానం



కొండాపురం: మండల ఎంఈఓ కే రవికుమార్‌ను ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడంపై ఎంఈఓను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఎంఈఓ సేవలను కొనియాడారు. మండల విద్యావనరుల కేంద్రంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో సంక్షేమానికి పెద్దపీట



మర్రిపాడులో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

సంగం: రాష్ట్రంలోని గడప గడపకు సంక్షేమ ఫలాలు చేరుతుండడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేశారనడానికి నిదర్శనమని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మర్రిపాడు పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన నిర్వహించారు. తొలుత మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. బీసీ కాలనీ నుంచి ఎస్టీ కాలనీ వరకు ఆటో ఎక్కి ప్రయాణం చేశారు. ఎస్టీ కాలనీలో దివ్యాంగ చిన్నారి అభిషేక్‌ను పరామర్శించారు. అభిషేక్‌కు వేలిముద్రలు పడక పింఛన్ రాలేని తల్లిదండ్రుల ద్వారా తెలుసుకుని డీఆర్డీఏ పీడీతో మాట్లాడారు. ప్రత్యేకంగా పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. తొలుత ఎమ్మెల్యేకు స్థానిక వైఎస్సార్‌సీపీ నేత ముడి మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.

ప్రభుత్వ సంక్షేమ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సంగం: ప్రభుత్వ సంక్షేమ పాలన ప్రతిగడపలో తెలిసేలా గృహసారధులు పనిచేయాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. స్థానిక తుంగా దయాకర్‌రెడ్డి కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన గృహసారధుల శిక్షణ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు గురుమోహన్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. గృహసారధులకు శిక్షణ ఇచ్చారు. కొత్తగా సచివాలయ కన్వీనర్లు, గృహసారధుల వ్యవస్థలను తీసుకొచ్చిన ప్రభుత్వం ప్రజలకు మరింత మేలు చేసేందుకు కార్యాచరణ చేపట్టిందన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా పనిచేసి వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయాలన్నారు. అనంతరం గురుమోహన్ మాట్లాడారు. వలంటీర్లు, గృహసారధులు సమష్టిగా ప్రభుత్వ పథకాలను సకాలంలో గడప గడపకు చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ రావుల లక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దేవసహాయం, సీనియర్ నాయకులు కంటాబత్తిన రఘునాథరెడ్డి, బాలకృష్ణారెడ్డి, శేఖరయ్య, వాసుదేవరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, ఫణి, మెట్టుకూరు వాసుదేవరెడ్డి, పట్టాభి, సర్పంచ్‌లు సురేష్, ఆనం ప్రసాద్‌రెడ్డి, మానికల చందు, సీఐ రవినాయక్, ఎంపీడీఓ గోపి, తదితరులు పాల్గొన్నారు.

మనది ప్రజాప్రభుత్వం



వృద్ధురాలికి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి : రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అన్నగారిపాళెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలను అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ అందజేస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. నాడు–నేడు ద్వారా పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నారన్నారు. రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అందుబాటులోకి వస్తే మత్స్యకార గ్రామాల ప్రజలకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ప్రజాప్రతినిధులు,అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మంచిపేరు తేవాలి

కావలి రూరల్: కావలి నియోజకవర్గంలోని ప్రజలకు ప్రభుత్వ పథకాలను సకాలంలో అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్‌ఎస్ఆర్ కల్యాణ మండపంలో 1 నుంచి 20 వార్డులకు సంబంధించిన సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారధులతో శుక్రవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలకు మేరకు వార్డుల్లోని సమస్యలను తెలుసుకునేందుకు సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. మీ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించేలా చూస్తామన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ఉత్తరకాలువపై బ్రిడ్జి నిర్మిస్తామని మహిళలకు హామీ ఇస్తున్న ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి

- ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి

కలిగిరి: రాష్ట్రంలోని అన్ని వర్గాల్లోని పేదలకు సంక్షేమ పథకాలను అమలుచేస్తూ కుల,మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ వాటిని అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. నాగసముద్రం సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. తొలుత గ్రామసచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. సంక్షేమ పథకాల అమలుతీరుపై సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. అనంతరం చీమలవారిపాళెం మాజీ ఎంపీపీ నందిపోగు జయమ్మ దంపతులను ఆప్యాయంగా పలుకరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ఉత్తరకాలువపై రాకపోకలకు బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేయగా సచివాలయానికి కేటాయించే నిధులు రూ.4 లక్షలతో బ్రిడ్జి నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరగా, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ ఏఈ దినేష్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపుతున్నామన్నారు. భూపంపిణీలో అర్హులకు మాత్రమే భూములు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. గ్రామసచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు అర్హులందరికీ సంక్షేమ పథకాలు సజావుగా అందేలా చూడాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి బొల్లినేని వెంకటసత్యానారాయణ, మండల యూత్ కన్వీనర్ కోడూరు కృష్ణారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మూలి రాఘవరెడ్డి, స్థానిక నాయకులు అక్కెం హజరత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నారాయణ, అంకిరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, ఇరిమ్మయ, తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కలిగిరి: వీర్నకొల్లు పంచాయతీలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. మండలాధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

చిరుధాన్యాల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం

వింజమూరు: చిరుధాన్యాలు సాగుచేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తోందని జిల్లా రైతుకేంద్రం ఏడీఏ లక్ష్మీమాధవి పేర్కొన్నారు. వింజమూరులోని ఏడీఏ కార్యాలయంలో వింజమూరు, కొండాపురం, కలిగిరి, జలదంకి మండలాల మహిళా రైతులకు చిరుధాన్యాల సాగుపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు సాగుచేసే రైతులకు విత్తనాలు ఉచితంగా అందజేస్తామన్నారు. చిరుధాన్యాల్లో అధిక పోషకాలు ఉంటాయన్నారు. జీ-20 దేశాల సదస్సుకు మనదేశం ఆతిథ్యం ఇస్తున్నందున మహిళలు అన్ని రంగాల్లో ప్రత్యేకించి వ్యవసాయాధార ఉత్పత్తుల ద్వారా వ్యాపారవేత్తలుగా రాణించాలని సూచించారు. వింజమూరు ఏడీఏ రామిరెడ్డి, ఏఓ శైలజ, శ్రీనివాస్, కేవీకే సైంటిస్ట్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఏఓలు రైతులకు అందుబాటులో ఉండాలి



ఉదయగిరి: మండల వ్యవసాయాధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని ఉదయగిరి ఏడీఏ బాలాజీనాయక్ సూచించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మండల వ్యవసాయాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార భద్రత పథకం కింద క్లస్టర్ డెమోలు, పొలంబడి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎరువుల దుకాణాలను తరచూ తనిఖీచేస్తూ నమూనాలు సేకరించాలన్నారు. పంటల సాగులో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు చెన్నారెడ్డి, వెంకటేశ్వర్లు, రామ్మోహన్, అశోక్, కిరణ్ పాల్గొన్నారు.

పీఎంకిసాన్‌కు ఈకేవైసీ

కొండాపురం: ఇప్పటి వరకు పీఎం కిసాన్ నిధులు జమవని రైతులు ఈకేవైసీ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ ఏఈఓ ఈశ్వరాచారి కోరారు. మండలంలోని సాయిపేట సచివాలయం పరిధిలో నెల్లూరు ఐపీపీబీ మేనేజర్ రాజేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈకేవైసీ నమోదు చేశారు. ఈకేవైసీ చేయించుకోకుంటే పీఎం కిసాన్ నగదు ఖాతాల్లో జమకాదని తెలిపారు.

కోళ్లకు ఉచితంగా టీకాలు



ఆత్మకూరురూరల్: వేసవిలో కోళ్లకు తెగుళ్లు సోకకుండా టీకాలు వేయించుకోవాలని ఆత్మకూరు పశుసంవర్థక శాఖ ఏడీఏ డాక్టర్ జయచంద్ర సూచించారు. శుక్రవారం రాత్రి ఆయన జ్యోతినగర్‌లోని కోళ్లకు తన సిబ్బందితో టీకాలు వేయించారు. ప్రతి గ్రామంలో ఒక్కోరోజు టీకాలు వేస్తామని, కోళ్ల పెంపకందారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

భూపంపిణీకి అర్హులను గుర్తించండి

వింజమూరు: భూపంపిణీకి ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన వారిని గుర్తించాలని తహసీల్దార్ చొప్పా రవీంద్రబాబు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో భూపంపిణీపై రెవెన్యూ సిబ్బందితో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో పొజిషన్‌లో ఉన్న అర్హులకు రెండెకరాలను అసైన్ పట్టాగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మండలంలోని సచివాలయాల్లో అర్హుల జాబితాలను ప్రదర్శించామన్నారు. వాటిపై అభ్యంతరాలను స్వీకరించి తుది జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు.

యువత ఉజ్వల భవితకు ఏడీఎఫ్ కృషి

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



గౌతమ్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి, నాయకులు

ఆత్మకూరు: దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ఆశయ సాధనలో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గ యువత ఉజ్వల భవిత కోసం ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణను ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నైపుణ్య శిక్షణను దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి కుమార్తె, ఎంజీఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ అనన్యారెడ్డితో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'వర్క్‌వెర్స్' సంస్థ సహకారంతో విద్యార్థులకు మూడు నెలల పాటు నైపుణ్య శిక్షణను నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో నిర్వహించిన ఉద్యోగమేళాలో సరైన నైపుణ్యాలు లేక కేవలం 150 మంది మాత్రమే ఎంపికయ్యారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని యువత భవిత కోసం ఏడాదికి రెండు సార్లు నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని వివరించారు. అనంతరం వర్క్‌వెర్స్ కంపెనీ నిర్వాహకులు సైనిక్ చక్రవర్తి, మేనేజర్ రుచిక పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మున్సిపల్ బస్టాండ్ పనుల పరిశీలన

ఎంజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ.3 కోట్లతో చేపడుతున్న మున్సిపల్ బస్టాండ్ నిర్మాణ పనులను ఆ ఫౌండేషన్ డైరెక్టర్ అనన్యారెడ్డితో కలిసి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పరిశీలించారు. మున్సిపల్ బస్టాండ్ డిజైన్‌ను ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేలా రూపొందించినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ నెల 21 దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి వర్ధంతి సందర్భంగాప్రారంభించేందుకు పనులు వేగవంతం చేయాలని ఇంజినీర్లను కోరారు.

రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

రోడ్డు భద్రతా నియమాలను ప్రతిఒక్కరూ పాటించాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఆత్మకూరు డీఎస్పీ ఎస్ కోటారెడ్డి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీరాములు ఆధ్వర్యంలో నెల్లూరుపాళెం నుంచి సోమశిల రోడ్డు సెంటర్ వరకు శుక్రవారం అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం హెల్మెట్ ధరించి కొద్దిసేపు బైక్ నడిపారు. ద్విచక్ర వాహనచోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. తొలుత నెల్లూరుపాళెం సెంటర్‌లోని దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యేతో పాటు గౌతమ్‌రెడ్డి కుమార్తె అనన్యారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జీ వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్లు శ్రావణ్‌కుమార్, సర్దార్, పార్టీ కన్వీనర్లు ఆనంద్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, శంకర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ఎంపీపీలు వేణుగోపాల్‌రెడ్డి, సంపూర్ణమ్మ, పార్టీ సొసైటీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్లు కామాక్షయ్య నాయుడు, పెంచలయ్య, నాయకులు ఆదిశేషయ్య, వెంకటేశ్వర్లు, జమీర్, కలాం, ఎస్ ప్రతాప్, శ్రీనివాసులునాయుడు, సర్పంచ్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం



మాట్లాడుతున్న ఆర్డీఓ శీనానాయక్

కావలి రూరల్: తూర్పురాయలసీమ నియోజకవర్గ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు కావలి ఆర్డీఓ శీనానాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి డివిజన్‌లోని పోలింగ్ కేంద్రాల వివరాలను వివరించారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1400 మంది మాత్రమే ఓటర్లు ఉండాలని, అంతకంటే ఎక్కువ మంది ఓటర్లు ఉంటే అదనంగా పోలింగ్ కేంద్రాలను పెంచుకోవాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తున్నామని, ఏమైనా సందేహాలు ఉంటే తెలియజేయాలని కోరారు.

కుష్టు వ్యాధిపై విస్తృత అవగాహన

వరికుంటపాడు: వైద్యారోగ్య సిబ్బంది కుష్టు వ్యాధిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని వరికుంటపాడు పీహెచ్‌సీ సీహెచ్‌ఓ రాజశేఖరరాజు అన్నారు. మండలంలోని విరువూరు సచివాలయంలో కుష్టు వ్యాధి నివారణపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంపై స్పర్శలేని రాగి మచ్చలు కుష్టు లక్షణాలని తెలిపారు. కుష్టును ప్రాథమిక దశలో గుర్తిస్తే మందులతో నయం చేయవచ్చన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు కుష్టుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్యారోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి కుష్టు లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించాలి



కేజీబీవీ విద్యార్థినులతో కలిసి నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు

మర్రిపాడు: సమాజంలోని మహిళలు, బాలికలకు రక్షణ కల్పించాలని ఐద్వా మండలాధ్యక్షురాలు ప్రమీల కోరారు. ప్రస్తుతం బాలికలు, మహిళలపై జరుగుతున్న దాడులపై మర్రిపాడు కేజీబీవీ విద్యాలయం, కదిరినేనిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని విద్యార్థినులకు శుక్రవారం అవగాహన కల్పించారు. మహిళలు స్వేచ్ఛగా తిరిగేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. దిశా చట్టానికి మరింత పదును పెట్టాలన్నారు. వెంకటాచలంలో 9వ తరగతి విద్యార్థినిపై యాసిడ్ దాడికి పాల్పడి ఆమె మృతికి కారకుడైన మేనమామను కఠినంగా శిక్షించాలని కళ్లకు నల్లగుడ్డలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఐద్వా నాయకులు రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



క్రీడాజ్యోతి వెలిగించి గ్రిగ్ క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి : విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి కావలికి మంచిపేరు తీసుకురావాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో 98వ గ్రిగ్ మెమోరియల్ క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే రామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీర, మానసికోల్లాసానికి ఎంతో దోహదపడుతాయన్నారు. విద్యార్థులు క్రీడలు ఆడడం ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించి ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చన్నారు. సమాజంలోని ప్రతిఒక్కరూ నిత్యం మైదానాలను సందర్శించి క్రీడలను ఆడడం ద్వారా ఒత్తిడిని జయించవచ్చన్నారు. కావలికి చెందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటుతుండడం అభినందనీయమన్నారు. కావలిలో క్రీడా పోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులకు తమ వంతు ప్రోత్సాహాన్ని అందిస్తున్నామన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కావలి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల పీడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



సిమెంట్ రోడ్డు పనులను పరిశీలిస్తున్న నాయకులు

వింజమూరు: మండలంలోని బుక్కాపురం, తొగటపాళెంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను సొసైటీ అధ్యక్షుడు జూపల్లి రాజారావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా బుక్కాపురం సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి పర్యటించగా ప్రజలు సీసీరోడ్లు నిర్మించాలని కోరడం జరిగిందన్నారు. ఈ మేరకు సచివాలయం పరిధిలోని బుక్కాపురం పంచాయతీ పరిధిలో రూ.10 లక్షలు, ఏ కిస్తీపురం పంచాయతీ పరిధిలో రూ.10 లక్షలతో సీసీరోడ్లు మంజూరు చేశారని వివరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రేవునూరు శ్రీనివాసులురెడ్డి, ఏఈ తిరుమలయ్య, సర్పంచ్ రసూల్, రాజారెడ్డి, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.